ప్రజాశక్తి
బుధవారం 12 ఫిబ్రవరి 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



బాలికలపై అసభ్యంగా ప్రవర్తిస్తే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : సమాజంలోని మహిళలు ,బాలికల పట్ల ఎవరైనా అమర్యాదగా అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి కె.సిహెచ్.రామారావు తెలిపారు. ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు దర్గామిట్ట ప్రాం తంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, మహిళలు, బాల బాలికల సంరక్షణ చర్యలు, బాల్య వివాహాలు, పోక్సో యాక్ట్, మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల దుర్వినియోగం, చైల్డ్ పోర్నోగ్రఫీ, సైబర్ క్రైమ్ లపై కళాశాల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. ఏసుదాసు , సెక్టార్ సిఐ ఎ.నాగేశ్వరరావు, మహిళా పోలీస్ స్టేషన్ సి.ఐ సి. కస్తూరెడ్డి, (ఎహెచ్‌టియు) యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎఎస్ఐ వై . శ్రీహరి, సిబ్బంది కె.ప్రసాద్, టీపీఎస్ రాంబాబు పాల్గొన్నారు.

'కూటమి'లో నామినేటెడ్ కుంపటి..!

కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ కుంపటి రగులుతోంది. నేడు, రేపు అంటూ పదవుల ఆశావహులున్నారు. సామాజిక సమీకరణలకు అనుగుణంగా పదవులు ఇస్తామని కూటమిలోని టిడిపి నేతలంటున్నారు. సీనియర్ నేతలు తమ అదృష్టం పరీక్షించుకునే పనిలో ఉన్నారు. ఇతర పార్టీ నుంచి వచ్చిన నేతలకు అవకాశం వచ్చేలా ఉన్నాయనే అనుమానం సీనియర్ నేతల్లో ఉంది. మేలోని టిడిపి మహానాడులోపు జిల్లాలోని నామినేటెడ్ పదవులు భర్తీ చేయాలని ఆపార్టీ భావిస్తుంది. అందులో భాగంగానే జిల్లా సమన్వయకమిటీలో జరిగిన చర్చ తుతూ మంత్రంగా ముగిసింది. ఎవరు ఆశలు వారికున్నాయి. మార్చి 3 వరకు ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ ఉండడంతో అందరూ వేచిచూస్తున్నారు. కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన జనసేన, బిజెపి ప్రస్తావన ఇక్కడ నేతల్లో కనిపించడం లేదు. వారు నేరుగా అధిష్టానాన్ని సంప్రదిస్తున్నారు.

- జనసేన, బిజెపి ప్రస్తావనే లేదు
- సీనియర్ నేతలు ఆశగా ఎదురుచూపు
- ఎటూ తేల్చని 'సమన్వయం'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నూతన కూటమి ప్రభుత్వంలో సీనియర్ నేతలు, వైసిపి నుంచి వచ్చిన నేతలు నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్న విషయం తెలిసిందే. జిల్లాలో ప్రస్తుతం ఉన్న డిసిఎంఎస్, డిసిసిబి, జిల్లా గ్రంథాలయ చైర్మన్, నుడా డైరెక్టర్లు, ఆర్‌సిఎస్, ఎంఎల్‌సి, ఎండోమెంట్ కమిటీలు ప్రధానంగా ఉంది. రాష్ట్ర పార్టీ ఆదేశం మేరకు నామినేటెడ్ పదవుల భర్తీ విషయంపై కసరత్తు సాగుతోంది. ఇటీవల జిల్లాకు వచ్చిన ఇన్‌ఛార్జ్ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ అధ్యక్షతలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఇక్కడ ప్రాథమికంగా చర్చలు సాగాయని తెలిసింది. డిసిసిబి చైర్మన్ ఎన్నిక విషయంలో కావలి ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డి తమకు కావాలని పట్టుబట్టినట్లు సమాచారం. దీనికి సీనియర్ నాయకులు సుబ్బానాయుడు పేరు ప్రస్తావనకు తీసుకొచ్చినట్లు తెలిసింది. వీటి భర్తీ విషయంలో ఉమ్మడి జిల్లానా, విభజన జిల్లాల అనే విషయం ఇప్పటికీ పూర్తి కాలేదు. ఆత్మకూరు మాజీ ఎంఎల్‌ఎ కొమ్మి లక్ష్మయ్యనాయుడు తనకే దక్కుతుందని భావిస్తున్నట్లు తెలిసింది. కొందరు నాయకులు భరోసా

ఇచ్చారు. డిసిసిబి చైర్మన్ విషయంలో మెట్టుకూరు ధనంజయరెడ్డి పేరు వినిపిస్తోంది. దీనిని డిసిఎంఎస్ చైర్మన్ పోస్టును సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తమకే కావాలని పట్టుపడుతున్నట్లు తెలిసింది. రైతు నాయకులు రాధాకృష్ణమనాయుడు ప్రస్తావన తెచ్చినట్లు సమాచారం. దీని విషయంలోనూ కొండు బాబు మళ్లీ చూడాలని వాయిదా వేసినట్లు తెలిసింది. జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోస్టుకు మంత్రి పి. నారాయణ తనకు కావాలని ఆశించారు. ఇదే సమయంలో నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తనకు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో అందుకు నారాయణ సమ్మతించినట్లు తెలిసింది. ఏ సామాజిక వర్గానికి ఇవ్వాలని చెబితే వారి పేరు ప్రకటిస్తామని సమావేశంలో చెప్పినట్లు సమాచారం. నుడా చైర్మన్‌గా కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని ప్రకటించిన విషయం తెలిసిందే. డైరెక్టర్లుగా గతంలో రాజకీయ నేతలను ప్రకటిస్తుండగా, ప్రస్తుతం అధికారులు మాత్రమే ఇందులో ఉంటారని సమాచారం. ఇక్కడ నుంచి పోస్టులు వచ్చే అవకాశం కనిపించడం లేదు. జిల్లాలో ఆరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ (ఎఎంసి) చైర్మన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

నెల్లూరు నగరం ఒకికి కేటాయించినట్లు సమాచారం. స్థానిక ఎంఎల్‌ఎలు ఎవరి పేరు ప్రకటిస్తే అదే ఫైనల్‌గా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఎండోమెంట్ కమిటీలు ప్రకటించాల్సి ఉంది. వివిధ దేవాలయాలకు సంబంధించి ఎంఎల్‌ఎలదే ఫైనల్‌గా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. 13 జిల్లాల్లో ఎనిమిది జిల్లాలకు కోడ్ వర్తిస్తుంది. ఐదు చోట్ల లేదు. మార్చి 3 వరకు కోడ్ అమల్లో ఉంది. మేలో కడపలో టిడిపి మహానాడు నిర్వహిస్తున్నారు. అప్పటి లోగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని చూస్తున్నారు. టిని నాయకులకు జిల్లాలో సరైనా ప్రాధాన్యత దక్కలేదని ఆ సామాజిక వర్గం నాయకులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. పోస్టులు తక్కువగా ఉండడంతో తమ వరకు వస్తాయా రావా అనే ఆందోళన టిడిపి నేతల్లో ఉంది. వైసిపి నుంచి టిడిపిలోకి వచ్చి ఎంఎల్‌ఎలకు అనుకూలంగా ఉన్న కొందరు నేతలు తమకే పదవులు అందుతాయని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో నామినేటెడ్ కుంపటి రగులుతోంది.

జనసేన, బిజెపి ప్రస్తావన లేదు..?

కూటమి భాగస్వామ్య పార్టీలైన జనసేన, బిజెపి ప్రస్తావన ఇక్కడలేదు వినిపించడం లేదు. నామినేటెడ్ పదవుల విషయంలో జనసేనకు 15 శాతం, బిజెపికి 5 శాతం ఇవ్వాల్సి ఉంది. రాష్ట్ర స్థాయిలోనే సమన్వయం చేసుకొని పోస్టులు తెచ్చుకుంటున్నారు. జిల్లాలో కీలకమైన రెండు పదవులు జనసేన బిజెపికి దక్కిన విషయం తెలిసిందే. ఆర్‌టిసి రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డికి, జనసేన నుంచి ఎపి హౌసింగ్ డిపార్ట్‌మెంట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వేమూరపాటి అజయ్‌కుమార్‌కు అప్పగించిన విషయం తెలిసిందే. స్థానికంగా వారి ప్రస్తావన కనిపించక పోయినా రాష్ట్రంలో చక్రం తిప్పి ఏ పదవుల పొందుతారో అనే అనుమానం ఇక్కడ టిడిపి నేతల్లో ఉంది. మొత్తంగా నామినేటెడ్ పోస్టుల కోసం టిడిపి నేతలు కళ్లు అప్పగించి చూస్తున్నారు. ఏం జరుగుతుందోననే నెలకొంది.

కమిషనర్‌ను కలిసిన డిప్యూటీ మేయర్

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ స్థానానికి ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో విజయం సాధించి డిప్యూటీ మేయర్‌గా ఎంపికైన సయ్యద్ తహసీన్ కమిషనర్ ఎం.సూర్యతేజను మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు కమిషనర్‌ను మర్యాద పూర్వకముగా కలిసి పూల బొకేను అందజేశారు.

కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు : కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే అంగవైకల్యాన్ని నివారించడం సాధ్యమౌతుందని డిఎల్ఎటిఒ డాక్టర్ ఖాదరువలి పేర్కొన్నారు. మంగళవారం సంతపేట ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలో స్పర్శ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధికి సంబంధించిన లక్షణాలు ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన చికిత్స చేసిన ఎడల అంగవైకల్యం నివారించవచ్చునని ఈ వ్యాధికి సంబంధించిన అపోహలు,వ్యాధినిరోధక శక్తి తక్కువ ఉన్నట్లయితే వ్యాధిసోకే అవకాశం ఉందన్నారు. అనంతరం విద్యార్థులు అందరిచే కుష్టు వ్యాధికి సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, డిపిఎంఒ బి.వి.సుబ్బయ్య, రమణారెడ్డి, సిఒ తిరుపతయ్య, ఎఎన్ఎంలు హసీనా, నాగలక్ష్మి, ఆశాలు గీత, సుమయ, భవాని, జ్యోతి, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

ధాన్యానికి మద్దతు ధర కోసం

22న 'చలో నెల్లూరు'

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రైతు సంఘాల నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించాలని, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతు సంఘం, ఏపి కౌలు రైతు సంఘం,ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు సంయుక్తంగా ఈ నెల 22న 'చలో నెల్లూరు' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రైతు, కార్మిక సంఘాలు ప్రకటించాయి. మంగళవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో రైతు, కార్మిక సంఘాల నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ జిల్లా రైతులు అతి త్వరలో వరి పంట కోత పనులు ప్రారంభించనున్నారన్నారు. వ్యవసాయం వల్లనే 52 శాతం సంపద వస్తుందని, అయినా ప్రభుత్వం పంటలను పండించే రైతులను, కౌలు రైతులను పంటించుకోకుండా గాలికి వదిలేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 22వ తేదిన ఏబిఎం కాంపౌండ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ, అనంతరం ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా చలో నెల్లూరు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు ఉన్నారు.

పన్ను బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను, షాపు రూముల బాడుగలు, పన్నుల వసూళ్లకై నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేసి, వంద శాతం లక్ష్యాలను సాధించాలని కమిషనర్ సూర్య తేజ రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయ పరిపాలనా కార్యదర్శులను ఆదేశించారు. నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో కమాండ్ కంట్రోల్ విభాగంలో మంగళవారం వారాంతపు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పన్నుల వసూళ్ల లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు పి. రమ్య - రామ్మూర్తి నగర్, ఎం. సాయి పూజ - ఆదిత్య నగర్, జె.జయలక్ష్మి - బర్మాషల్ గుంట వార్డు సచివాలయ ఇన్చార్జి పరిపాలనా కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు.

సిఎం పర్యటించే ప్రాంతాల్లో పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 15న సిఎం నారా చంద్రబాబు నాయుడు కందుకూరు రానున్న నేపథ్యంలో పట్టణంలోని మార్కెట్ యార్డ్ స్థలాన్ని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట టిడిపి నాయకులు చల్లా శ్రీనివాసరావు,నార్నె రోశయ్య పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర కల్పించాలి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : పొగాకు,మిర్చి,వరి పంటలకు కనీస మద్దతు ధర ను చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ అబ్దుల్ అహ్మద్ కు మంగళవారం వినతిపత్రం అందజే శారు. ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాదాల రమణయ్య, సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడుతూ అననుకూల వాతావరణ పరిస్థితుల వలన రైతాంగం అదనపు పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వరి పంటకు గ్రేడ్లతో నిమిత్తం లేకుండా పుట్టింటికి రూ.19500 లు చెల్లించాలని తహశీల్దార్ ను కోరారు.దార్ల మాధవరావు,మానికొండ రమణయ్య,సన్నె బోయిన.చిరంజీవి, బి కుమార్ రెడ్డి, పిల్లి రామచంద్రారెడ్డి, మాధవరావుఉన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పొగాకు రైతులకు సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పొగాకు బోర్డు పరిధిలో పొగాకు రైతులకు, కోల్డ్ స్టోరేజీ యజమాన్యలకి వేలం నిర్వహణ అధికారి ఎం కిరణ్ సూచనలు చేశారు. పోగాకు రైతులు పోగాకు బేల్సును కోల్డ్ స్టోరేజ్ లో పెటుకోవాలని బావిస్తే ముందు రోజు బోర్డ్ వారి వద్దకు వచ్చి బేల్స్ స్టోరేజీలో పెట్టుకోవడానికి తప్పని సరిగా అనుమతి తీసుకోని బేల్స్ ను కోల్డ్ స్టోరేజీలో పెట్టుకోవాలని తెలిపారు.పోగాకు బేల్స్ ను కోల్డ్ స్టోరేజీలో నుండి బయట తీసేటపుడు కూడా తప్పని సరిగా బోర్డు వారి వద్ద కి వచ్చి పర్మిషన్ తీసుకోవాలన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : మండలంలోని అంగిరేకులపాడు నుంచి కావలి వైపు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గుడ్లూరు శివాలయం సమీపంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గుడ్లూరు ఎస్ఐ వై వెంకట్రావు రెవెన్యూ అధికారులతో కలిసి పట్టుకున్నారు. లింగసముద్రం మండలం, అంగిరేకులపాడు గ్రామం నుంచి కావలి వద్దకు మహేంద్ర బొలెరో వాహనంలో 40 బస్తాల పీడిఎస్ బియ్యాన్ని అక్రమముగా రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేశారు.

ఇంటర్ హాల్ టిక్కెట్లు పంపిణీ చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని, ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాలు టిక్కెట్లను కాలేజీ ఫీజులకు ముడి పెట్టకుండా ప్రాక్టికల్ పరీక్షల యొక్క హాల్ టికెట్లను వెంటనే విద్యార్థులకు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆర్.ఐ.ఓ కి వినతి పత్రం అందజేసింది.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను నరేంద్ర ఆర్.ఐ.ఓ తో మాట్లాడుతూ జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్న ప్రైవేట్ , కార్పొరేట్ కళాశాలలో ఎటువంటి అవకతవకలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు విక్రమ్, మశీర్ తదితరులు పాల్గొన్నారు.

దూబగుంటకు అన్యాయం చేయొద్దు

డంపింగ్ యార్డు ఏర్పాటుపై నిరసన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంట శివారు ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఒద్దని పలువురు నిరసన తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో అప్పటి ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి శ్రీకారం చుట్టి నిరుపేద దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి వద్ద నుండి స్థలం బలవంతంగా లాక్కొని డంపింగ్ యార్డ్ నిర్మాణం చేపట్టారు. అప్పటి నుంచి దూబగుంట గ్రామానికి చెందిన తామంతా డంపింగ్ యార్డ్ ఇక్కడ వద్దు అని అధికారుల చుట్టూ తిరుగుతున్నామన్నారు. దూబగుంట వాసులు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన పొరపాటు కూటమి ప్రభుత్వం చేయొద్దంటూ టిడిపి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావును కోరుకుం టున్నామని మంగళవారం నిరసన తెలిపారు. దూబగుంట గ్రామానికి చెందిన బండి భగత్ సింగ్, నత్తా నాగరాజు, బండి మాల్యాద్రి, తుమ్మ రమేష్, పల్నాటి కేశవరావు, మేళం తిరుమల రావు, బండి మల్లేష్, మిడసల ప్రవీణ్, బలికల శ్రీనివాసులు, గౌడ పేరు శ్రీను, అన్నపు రెడ్డి వెంకటయ్య, కొమిరెడ్డి శీను, అన్నపురెడ్డి ప్రసాదు, కొమ్మిరెడ్డి వెంకటేశ్వర్లు, గ్రామానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న దూబగుంట వాసులు

ప్రభుత్వ స్థలాలను గుర్తించండి

ప్రజాశక్తి-నెల్లూరు : ఎంఐజి లేవుట్స్ కోసం జాతీయ రహదారి సమీపంలో ఉండే ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని ఆర్డీవోలు, తహశీల్దార్లను కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. కలెక్టరేట్ లోని తిక్కన్న ప్రాంగణం నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి హాజరై అధికారులనుద్దేశించి ప్రసంగించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నుడా పరిధిలో ఏర్పాటు చెయ్యబోతున్న ఎంఐజీ లేవుట్స్ కు ప్రభుత్వ స్థలాలను గుర్తించి వారంరోజుల్లో నివేదిక అందజేయాలన్నారు. మంత్రి నారాయణ ఆదేశాల మేరకు త్వరితగతిన స్థలాలను గుర్తించాలన్నారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో నుడా విస్తరించి ఉందని ఆయా ప్రాంతాల్లో ఎంఐజీ లేవుట్స్ వేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు అనంతరం నుడా చైర్మన్ కోటంరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసినప్పటికే నుడా ఖజానా ఖాళీగా ఉందన్నారు. నుడా తరపున అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 15 కోట్లు, వాటర్ పైప్ లైన్ నిర్మాణానికి 6 కోట్లు కేటాయించామన్నారు. కార్పొరేషన్ అభివద్ధిలో నుడా భాగస్వామ్యం అవడం సంతోషంగా ఉందన్నారు. నుడా తరపున ఎంఐజీ లేవుట్స్ ఏర్పాటు చేసి అందులో మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించినట్లు కోటంరెడ్డి తెలిపారు. మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నుడాను అభివద్ధి చేసుకుంటామన్నారు. నుడా వైస్ చైర్మన్ సూర్యతేజ, జేసీ కార్తీక్, నెల్లూరు ఆర్డీవో, తహశీల్దార్ లతో పాటు నుడా అధికారులు నుడా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఓ ఆనంద్

మత్స్యకారుల సంక్షేమానికి కృషి : కోటంరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

స్వర్ణాల చెరువులో జిల్లా మత్స్యశాఖ మీనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ అధికారులతో కలిసి కోటంరెడ్డి స్వర్ణాల చెరువులో 8 లక్షల చేప పిల్లలను వదిలారు. అనంతరం ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ చేపల వేట వత్తిగా జీవిస్తున్న కుటుంబాల వారి సంక్షేమం, అభివద్ధికి మత్స్యశాఖ విశేష కార్యక్రమాలను చేపడుతుందని చెప్పారు. స్వర్ణాల చెరువులో వందల కుటుంబాల వారు చేపల వేట వత్తిగా చేసుకుని జీవిస్తున్నారని, వారి కోసమే ఈ మీనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

నిద్రలేమితో న్యూరాలజీ సమస్యలు

నెల్లూరు : జీవనశైలి కారణంగా నిద్ర అవసరాన్ని చాలా మంది తక్కువ అంచనా వేస్తున్నారని, పని వత్తిడి, కంప్యూటర్ స్క్రీన్ ముందు ఎక్కువ సమయం గడపడం, ఒత్తిడి, నిద్రలేమి వంటి కారణాలవల్ల తీవ్రమైన అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని మెడికవర్ వైద్యశాల న్యూరాలజీ విభాగం సీనియర్ కన్సల్టెంట డాక్టరు దీక్షాంతి నారాయణన, న్యూరాలజీ కన్సల్టెంట్ డాక్టరు వైష్ణవి పేర్కొన్నారు. మంగళవారం మెడికవర్ వైద్యశాలలో మీడియాతో వారు మాట్లాడుతూ నిద్రలేమి తాత్కాలికంగా అలసటను మాత్రమే కాకుండా మెదడు ఆరోగ్యాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు. దీని వల్ల అల్జీమర్స్, పార్కిన్సన్ వంటి న్యూరోజెనరేటివ్ వ్యాధుల సోకే ప్రమాదం ఉందన్నారు. నిరంతర నిద్రలేమి వల్ల మెదడు విషతుల్యాలను తొలగించుకోవడానికి అసమర్థంగా మారు తుందన్నారు. ఇది మతిమరపు, దారుణమైన మానసిక ఒత్తిడి, డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలకు దారితీస్తుందన్నారు.. మన జీవనశైలిని మార్చుకోవాలని సూచనలు చేశారు. చిన్న మార్పులతోనే మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపర్చు కోవచ్చునని మెడికవల్ హాస్పిటల్ న్యూ రాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ దీక్షాంతి నారాయణన్, న్యూరాలజీ కన్సల్టెంట్ డాక్టర్ వైష్ణవి తెలిపారు.

క్రీడాకారుల సమస్యలపై ఎంపి 'వేమిరెడ్డి'ప్రస్థావన

ప్రజాశక్తి-నెల్లూరు

క్రీడలు దేశ సమగ్రాభివద్ధి, వ్యక్తి వికాసంలో ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తాయని ఎంపి వేమిరెడ్డి అన్నారు. దేశం గత కొన్నేళ్లుగా క్రీడల్లో స్థిరమైన పురోగతి సాధిస్తోందని, ఇటీవలి ఒలింపిక్స్, పారాలింపిక్స్‌లో సాధించిన విజయాలే ఇందుకు నిదర్శనమన్నారు. 2036 ఒలింపిక్స్ కోసం కేంద్ర బిడ్డింగ్ వేస్తున్నందుకు సంతోషిస్తూ..దానికి అనుగుణంగా యువ ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో క్రీడలను ప్రోత్సహించడంలో ఖేలో ఇండియా ప్రముఖ పాత్ర పోషిస్తోందని, కేంద్ర బడ్జెట్‌లో రూ.9000 కోట్లు కేటా యించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.జిల్లా క్రీడాకారులకు సంబంధించి కల్పించాల్సిన వసతులపై లోక్‌సభలో ఎంపి వేమిరెడ్డి మాట్లాడారు. మంగళవారం లోక్‌సభలో జీవో అవర్ సందర్భంగా పలు అంశాలను సభ ముందుకు తెచ్చారు.జిల్లాలోని మొగళ్లపాలెం వల్ల నిర్మించిన మల్టీపర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ రన్నింగ్ ట్రాక్‌ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎక్స్‌గ్రేషియా అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : టిఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్టు అధ్యాపకుడి గాసేవలను అందిస్తూ 2024 అక్టోబర్ 19న అకాల మరణం చెందిన సి.హెచ్. భాస్కర రావు కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఎక్స్ గ్రేషియాగ రెండు లక్షల రూపాయలు మంజూరు చేసింది. .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకి కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలికి మతుడి భార్య సి.హెచ్. వరలక్ష్మి , వారి కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం అందడానికి అన్ని విధాలుగా సహకరించిన రీజనల్ జాయింట్ డైరెక్టర్ వి.వి సుబ్బారావుకి, నెల్లూరు డి వి ఈవో కె.మధు బాబుకి కళాశాల సిబ్బందికి రుణపడి ఉంటానని సిహెచ్ వరలక్ష్మి తెలియజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి తెలిపాశారు.

ఎక్స్‌గ్రేషియా అందిస్తున్న ప్రిన్సిపాల్

పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచాలి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీ పెరుగుతున్న తరుణంలో పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచాలని సిఐటియు ,ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. కందుకూరు మున్సిపల్ కార్యాలయంలో ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో కలిసి మంగళవారం నిరసన చేపట్టారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఏఐటియుసి, సిఐటియు నాయకులు మాట్లాడారు. ఎఐటియుసి ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు బూసి సురేష్ బాబు, నియోజకవర్గ కార్యదర్శి ఎర్రంశెట్టి ఆనందమోహన్, సిఐటియు నాయకులు ఎస్ఎ గౌస్, ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రవణమ్మ, సిఐటియు అనుబంధ నాయకులు ఎద్దు కొండమ్మ , దార్ల శేషమ్మ,సిఐటియు నాయకులు సాధు పవన్ కుమార్ ఉన్నారు.



హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యత ప్రమాణాలలో భాగంగా ఐక్యుఏసి విభాగం ఆధ్వర్యంలో మేధో సంపత్తి హక్కులు, పేటెంట్లు, డిజైన్ ఫైలింగ్ అనే అంశంపై ఆన్లైన్ వెబ్‌నార్ మంగళవారం నిర్వహించారు. నాగపూర్ లోని రాజీవ్ గాంధీ జాతీయ మేధో సంపత్తి హక్కుల నిర్వహణ సంస్థలో అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ పేటెంట్స్ గా పనిచేస్తున్న కుమార్ రాజు హాజరై ఉపన్యసించారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రవికుమార్ ప్రారంభించి ఇటువంటి కార్యక్రమాలు కళాశాల నాణ్యత ప్రమాణాలను పెంచడమే కాకుండా, విద్యార్థులలో అవగాహన, జిజ్ఞాసను కలిగిస్తాయని పేర్కొన్నారు. వక్త కుమార్ రాజు మాట్లాడుతూ మేధో సంపత్తి వల్ల వస్తువులను తయారు చేసి, వాటికి పేటెంట్లు తీసుకోవడం వల్ల ఆ మేధోసంపత్తి వస్తువు తయారు చేసిన వారికే సొంతం అవుతుందన్నారు. ఐక్యూఏసి వెబినార్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.రాజగోపాల్ బాబు, కెనరేష్ రాజా, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీహరి ఉన్నారు.

ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి రూ. లక్ష విరాళం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణానికి చెందిన గుండ్రెడ్డి రామకష్ణ, కందుకూరు పట్టణంలోని ఏరియా ఆస్పత్రి అభివద్ధికి తన వంతుగా రూ. లక్ష విరాళాన్ని కందుకూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు మంగళవారం అందజేశారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు మాట్లాడుతూ ఆస్పత్రి అభివద్ధికి తన వంతుగా రూ. 1లక్ష సహాయం అందించిన రామకృష్ణను అభినందించారు. ఏరి యా హాస్పిటల్ సూపర్ నెండెంట్ శకుంతల దేవి, డాక్టర్ ఇంద్రాణి, పట్ట ణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు శిగా తిరుపాలు, ఓరుగంటి రామ్మూర్తి, కళ్యాణ్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్‌లో బ్లడ్ పాకెట్స్ సంఖ్య పెంచే విధంగా కందుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు సహకారంతో కందుకూరు డిపోలో మంగళవారం కందుకూరు ఏరియా హాస్పిటల్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేశారు. డాక్టర్ షాజుద్దీన్ మాట్లాడుతూ కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పెద్ద సంఖ్యలో గైనిక్ ఆపరేషన్ లు జరుగుతుండగా బ్లడ్ ప్యాకెట్స్ కోసం ఒంగోలు, కావలి బ్లడ్ బ్యాంక్స్ కేంద్రాలకు వెళ్లకుండా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు సూచన మేరకు కందుకూరు ప్రభుత్వా సుపత్రిలో రక్త నిలువలు సంఖ్యా పెంచే విధంగా క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారుక్యాంప్ కీ సహకరించిన కందుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస రావుకి కందుకూరు ఆర్టీసీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు.ఈ బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో 56 మంది ఆర్టీసీ కార్మికులు రక్తదానం చేశారు" కందుకూరు ఏరియా హాస్పిటల్ సిబ్బంది శ్రీలత,రామారావు,సుకుమార్ ,రాజేష్ పాల్గొన్నారు.



పలుచోట్ల 'పొలం పిలుస్తోంది..!

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : మండలంలోని చిమిడితిపాడు, పొట్లూరు రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది జరిగింది. వరి మద్దతు ధర గురించి వివరించారు.ధాన్యం మద్దతు ధర సాదారణ రకానికి క్వింటా ఒక్కయింటికి రూ. 2300. గ్రేడు-ఎ రకానికి రూ. 2320. లభిస్తుందన్నారు. ప్రస్తుతం మండలానికి ఒక కొనుగోలు కేంద్రం ఉంటుందనితెలిపారు. స్వర్ణ, వెంకట్రావు, మురళీకృష్ణ ఉన్నారు.

ప్రజాశక్తి- కందుకూరు : పలుకూరు , మహాదేవపురం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు పి అనసూయ, ప్రకృతి వ్యవసాయ హెల్త్ ,న్యూట్రిషన్ (ఐసిఆర్ పి)సిబ్బంది ఏ.శ్రీలక్ష్మి మాట్లాడారు. ఉద్యాన సహాయకురాలు ఐ. బ్రాహ్మణి, షేక్ నజీర్ భాష , పశు వైద్య సహాయకులు కె వి చైతన్య, పి.శరణ్య కుమారి,పలుకూరు ఎం పి టి సి స్వర్ణ పున్నయ్య ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

జిల్లావ్యాప్తంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో 297 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి పి సత్యవాణి తెలిపారు. రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు అందజేసేందుకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం బుచ్చిరెడ్డిపాలెం మండలం పంచేడు గ్రామ రైతు సేవా కేంద్రంలో మంగళవారం ఈ కార్యక్రమంలో నిర్వహించారు ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు గురించి రైతుల నుంచి వస్తున్న అభ్యర్థన మేరకు వ్యవసాయ సివిల్ సప్లయర్స్ కోపరేటివ్ సొసైటీలు రైతు సేవా కేంద్రాలు ద్వారా 297 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 2024-25 రబీ సీజన్ కు 66 వేల ఎకరాలలో రైతులు వరి సాగు చేపట్టారన్నారు. దాని ద్వారా 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందన్నారు. గత ఏడాది బహిరంగంగా పుట్టికి రూ.21వేల నుంచి రూ.24వేల వరకు ధర ఉందన్నారు. ఈ ఏడాది కూడా అదే రేటు ఉంటుందన్నారు. ధరలు రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం అమ్ముకోవచ్చు అన్నారు. నిర్దేశిత ప్రమాణాల ఆధారంగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. రైతులందరూ ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం తమపేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం సురేందర్ రెడ్డి, రైతులు, పాల్గొన్నారు.

మాతృశిశు మరణాలు నివారించాలి

ప్రజాశక్తి-కావలి : ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ పథకం" కింద డాక్టర్ రామ్ సెంటర్ విశోదయ పి.హెచ్.సి ఆధ్వర్యంలో రాజీవ్ నగర్ పి.హెచ్.సిలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి.ఎం.హెచ్.ఒ. డాక్టర్ బిజిత మాట్లాడుతూ మాతృ, శిశుమరణాలు లేకుండా చూడడం ఈ పథకం ఉద్దేశమని, గర్భిణులు వైద్యుల సలహాలు పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తహీనత లేకుండా చూసుకోవాలని, ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ నివ్వాలని కోరారు. తల్లీబిడ్డ ఆరోగ్యంగా వుండాలన్నారు. కార్యక్రమంలో పి.హెచ్.సి. డాక్టర్ మేఘనాథ్ చౌదరి, గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మి, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, పి.హెచ్.సి. కమ్యూనిటీ ఆర్గనైజర్ సునీత, ఎ.ఎన్.ఎం.లు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్, విశోదయ వారు బరస్ పౌటక్ సిరప్ లు పంపిణీ చేశారు.

కెజిబివిలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఎఎస్ పేట : మండల పరిధిలోని స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా డిపిఎం ఎం.మోహన్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.శ్రీలక్ష్మమ్మ మాట్లాడుతూ జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా మెడికల్ సిబ్బంది మా పాఠశాలకు విచ్చేసి, లెప్రసీ, కేన్సర్, చెవి మీద అవగాహన కార్యక్రమం, కుష్ఠు వ్యాధి దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారని తెలియజేశారు. కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో చుంచులూరు జిల్లా పరిషత్ హైస్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, పొలిరెడ్డిపల్లి రాంపల్లి, ఏపిలిస్కూలు, నందవరం పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య సిబ్బంది మింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూలనతో రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందన్నారు. అలాగే పోషకాహార వినియోగాన్ని పెంచుతుందని, రక్తహీనతను నియంత్రించి, నులిపురుగుల సంక్రమణను తగ్గిస్తుందన్నారు. అలాగే పిల్లల్లో ఏకాగ్రత పాఠాలను పెంచుతుందని, తద్వారా పని సామర్థ్యం జీవనోపాధి అవకాశాల్లో మెరుగుదల కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి కొండారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ ఎంఎల్ఎ బీద రవిచంద్ర యాదవ్, మాజీ జెడ్పి చైర్మన్ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ చేతుల మీదుగా యాదవ సంఘ ప్రధానకార్యదర్శి క్షత్రియ యాదవ రాజుల క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం నెల్లూరులోని బీద రవిచంద్ర తన కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేసి పలు అంశాలపై వారు మాట్లాడారు. కార్యక్రమంలో దుత్తలూరు మాజీ ఎంపిపి క్షత్రియ రవీంద్రబాబు, క్యాలెండర్ రూపకర్త రాజ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి-సీతారామపురం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాత్కాలిక విధులు నిర్వర్తిస్తున్న అటెండర్ ఏడుకొండలు, తోట మల్యాద్రి అనే యువకులు ఏకలవ్య స్పోర్ట్స్ ఫెడరేషన్ ఉత్తరప్రదేశ్ లో జరిగిన జాతీయ కబడ్డీ పోటీలలో గోవా రాష్ట్రం నుండి పాల్గొని ద్వితీయస్థానంలో నిలిచారు. అలానే త్వరలోనే ఇండో-నేపాల్ అంతర్జాతీయ కబడ్డీలలో పాల్గొంటానని తెలిపారు. వారికి పలువురు గ్రామస్తులు, ఆరోగ్యసిబ్బంది అభినందనలు తెలిపారు.

గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విద్యార్థులు జీవితంలో చక్కటి లక్ష్యాలు ఎన్నుకొని సరైన మార్గంలో శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఆత్మకూరు సిఐ గంగాధర్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినిలకు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం స్వచ్ఛంద సేవాసంస్థ నిర్వాహకులు వాగాల శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వాణిశ్రీ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-కావలి : మెడికల్ ఎంట్రెన్స్ (నీట్)కు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఎపిఎస్ ఆర్టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు జవహర్ భారతి జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థుల కోసం దాదాపు రూ.25వేలు విలువచేసే మెడికల్ ఎంట్రెన్స్ స్టడీ మెటీరియల్ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బుడుగు బలహీన వర్గాలకు చెందిన తాను కావలి తథాగతుడు, డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి స్థాపించిన విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల, జవహర్ భారతి జూనియర్ కళాశాలలో చదివి, తదుపరి ఆటోమొబైల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, ఆర్టిసిలో అధికారిగా కొనసాగుతున్నానన్నారు. తనకు విద్యాభిక్ష పెట్టిన విశ్వోదయ విద్యాసంస్థల చదివే పేద విద్యార్థులకు తనవంతు సాయం అందిస్తున్నానని తెలిపారు. ప్రిన్సిపాల్ ఎం.శామ్యూల్ రాజ్ మాట్లాడుతూ గత సంవత్సరం కూడా ఆర్టిసి డి.ఎం.శ్రీనివాసులు పేద విద్యార్థుల కోసం కళాశాలకు పుస్తకాలు అందజేశారన్నారు. కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

'కలం ఛాంపియన్' బిరుదుతో సత్కారం

ప్రజాశక్తి-మర్రిపాడు : సంగీత సాహిత్య సామాజిక సేవాసంస్థ కలం స్నేహం వ్యవస్థాపకులు శ్రీమాన్ గోపాల్ ఆచారి ప్రతిరోజు ఉదయం కవితా వస్తువు ఇచ్చి కవిత్వం రాసిన వారికి సాయంత్రానికి సమూహంలో ఫలితాలు వెల్లడిస్తారు. ఈ సమూహంలో హైస్కూల్ హిందీ అసిస్టెంట్ పార్లపల్లి నాగేశ్వరమ్మ 50కవితలు పూర్తి చేసిన సందర్భంగా కలం ఛాంపియన్ బిరుదుతో సత్కరించారు. జాతీయ గౌరవాధ్యక్షులు అరుణకుమారి, ఉపాధ్యక్షులు హరి రమణి, జాతీయ ప్రధాన కార్యదర్శి గీత శ్రీస్వర్గం, కోశాధికారి సావిత్రి రవిదేశాయ్, పాల్గొన్నారు.

షేర్ మార్కెట్ ట్రేడింగ్ పేరుతో కుచ్చుటోపి..

- **రూ.78కోట్ల పెట్టుబడితో బోర్డు తిప్పేసిన నిందితుడు**
- **లబోదిబోమంటున్న బాధితులు**

ప్రజాశక్తి-కావలి

కావలిలో "అమితార్థ అసోసియేట్స్" పేరుతో ప్రజల ధనం, ఆస్తులను అమ్మించి, పెట్టుబడులు పెట్టించి, చివరకు రూ.78కోట్లతో ఉడాయించిన మహబూబ్ సుభాని అనే నిర్వాహకుడి గుట్టురట్టైంది. గత 3 రోజుల నుండి ఈ వ్యాపారం సాగిస్తున్న నిర్వాహకుడు మహబూబ్ సుభానిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నా.. ఈ మోసంలో ఎక్కువ మంది పోలీసులు, చిన్నస్థాయి పోలీస్ అధికారులు ఉండడం వల్ల సమాచారం బయటకు రాకుండా తొక్కి పెట్టారు. చివరకు ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి జోక్యంతో మంగళవారం కేసు బయట పడింది. దాదాపు రూ.78కోట్ల షేర్ మార్కెట్ ట్రేడింగ్లో పలువురు పెట్టుబడులు పెట్టినట్లు దుమారం లేచింది. ఈ సరికొత్త మనీస్కీం గుట్టు బట్టబయలు కావడంతో పెట్టుబడి పెట్టినవారంతా లబో దిబోమంటున్నారు. ఈ వ్యవహార భాగోతమంతా కావలిలోనే జరిగింది.

కావలి మున్సిపాలిటి పరిధిలోని ముసునూరు మర్రిచెట్టు కాలనీలో ఒక భారీ భవనంలో ఈ ట్రేడింగ్ ముసుగులో మనీస్కామ్ బయటపడింది. మర్రిచెట్టు కాలనీలో మూడంతుస్తుల అధునాతన భవనం నిర్మించి, మహబూబ్ సుభాని అనే వ్యక్తి షేర్ మార్కెట్ ట్రేడింగ్ను నిర్వహిస్తున్నారు. మోసగాళ్ల చేతుల్లో మోసపోవద్దని పదేపదే పోలీసు అధికారులు అప్రమత్తం చేస్తున్నప్పటికీ ఎక్కువశాతం ఈ షేర్ మార్కెట్ ట్రేడింగ్లో పోలీసులే పెట్టుబడులు పెట్టడం చెప్పుకోదగ్గ విశేషం. లక్ష రూపాయలు కడితే నెలకు రూ.8వేల కమీషన్ కింద ఆ వ్యక్తి ఇస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ షేర్ ట్రేడింగ్ డబ్బులు కట్టినవారిని తీసుకువచ్చిన వారికి కూడా ఆ నిర్వాహకుడు కమీషన్లు ఇస్తారట. దాంతో దాదాపు నాలుగు ఏళ్లనుంచి షేర్మార్కెట్ ట్రేడింగ్ ముసుగులో భారీ

షేర్ మార్కెట్ ట్రేడింగ్ కార్యాలయం, నిందితుడు మహబూబ్ సుభాని

మనీస్కీమ్ లాంటిది జరుగుతుంది. ఎక్కువశాతం పోలీసులే ఈ స్కీమ్లో పెట్టుబడులు పెట్టడంతో పట్టణంలోని పలువురుకూడా కమీషన్ ఆశకు కక్కుర్తిపడి పోటీలుపడి ఇన్వెస్ట్మెంట్ చేశారు. అయితే, ఈ భాగోతం బట్టబయలు కావడంతో ఆ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న, ఈ రోజు కావలిలోని పలు పోలీసుస్టేషన్లలో షేర్మార్కెట్ ట్రేడింగ్ నిర్వాహకుడిపై బాధితులు ఫిర్యాదులు చేశారు. ఇంత పెద్దస్థాయిలో ఇలాంటి మనీ స్కీమ్ లాంటిది జరుగుతుంటే పోలీసు శాఖలోని విజిలెన్స్, ఇంటలిజెన్స్ అధికారులు ప్రేక్షకపాత్ర పోషించడంపై కూడా పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మోసం చేసిన వైనమిలా ఉంది..

షేర్మార్కెట్లో పెట్టుబడి పెడితే పెట్టుబడికి రూ.10వడ్డీ నెలకు వస్తుందని నిర్వాహకుడు 2021లో ఇక్కడ ఒక బాడుగ ఇంటిలో దుకాణం తెరిచాడు. ప్రజలను అందులో చేర్చేందుకు 14మంది డైరెక్టర్లను పెట్టాడు. ప్రజలు కట్టిన పెట్టుబడిలో దళారులైన డైరెక్టర్లకు మాత్రం నెలకు రూ.2 వడ్డీ ఇచ్చాడు. పెట్టుబడులు పెట్టిన వారికీ రూ.10 వడ్డీ ఇస్తామని చెప్పి మొదటి, 2వ నెలలో 10 శాతం, లేదా 8శాతం మాత్రమే ఇచ్చాడు. ఆలా వచ్చిన కమీషన్ తీసుకునేందుకు వచ్చిన వారితో "ఆ డబ్బు కూడా తిరిగి కడితే బంపర్ ఆఫర్ 20శాతం వడ్డీ కింద వస్తుందని చెప్పి, తిరిగి సదరు పైకాన్ని కూడా మళ్లీ కట్టించుకున్నాడు. తాము పెట్టిన పెట్టుబడికి ముద్దల ముడుపుగా బంపర్ ఆఫర్లు వస్తాయని ఆశపడి, తామే కాకుండా తమ సర్కిల్లోని స్నేహితులు, బంధువులను కూడా ఈ స్కీమ్ లో చేర్పించారు. బాడుగ ఇంటిలో ఆఫీస్ ప్రారంభించిన సుభాని, 2 సంవత్సరాలకే ముసునూరు మర్రిచెట్టు సంగంలో 3 అంతస్తుల మేడ కట్టాడు. ప్రజల పెట్టుబడులు పెరిగి పోగా, నిర్వాహకుడికి ఆశ పెరిగి పోయి, చివరకు రూ.78కోట్లతో బోర్డు తిప్పేసి పారిపోయాడు. ఈ భాగోతం కావలిలో దుమారం రేపింది. చాలామంది అప్పులు తీసుకునివచ్చి, ఈ మనీస్కీమ్ లో డబ్బులు పెట్టినట్టు సమాచారం. ఈ డబ్బులు రాకపోతే చాలా కుటుంబాలు రోడ్డున పడటం, ఆత్మహత్యలకు పాల్పడడం జరుగుతాయన్న సమాచారం జోరుగా వినిపిస్తుంది. ఈ స్కీమ్ లో డైరెక్టర్లుగా ఉన్న ఇద్దరు కానిస్టేబుళ్ళు ఈ స్కీమ్ లో దాదాపు 80మంది పోలీసులు, చిన్నస్థాయి పోలీస్ అధికారులను చేర్పించారు. పోలీసులే చేరగా, మనకున్న పోతుందని అనుకున్న అమాయకులు ప్రజలు నెలనెలా వచ్చే 10 శాతం కమీషన్ తో తాముకూడా కోటీశ్వరులం కావచ్చని ఆశపడి వంటిమీద నగలు, ఇల్లు, వాళ్లు అమ్మేసి, షేర్ ట్రేడింగ్ లో పెట్టేశారు. సుభాని చేసిన మోసంతో వారంతా కుప్పకూలి పోయారు. కావలి రూరల్ పోలీస్ స్టేషన్ లో పోయి, ఫిర్యాదు చేశారు. కావలి ఎం.ఎల్.ఎ. దగ్గరకు పోయి గోడు వెళ్లబోసుకున్నారు. ఆయన చొరవతో కావలి డి.ఎస్.పి. శ్రీధర్, రూరల్ సి.ఐ. రాజేశ్వరరావు, 2వ పట్టణ సి.ఐ. గిరిబాబు, 1వ పట్టణ సి.ఐ. ఫిరోజ్, తహశీల్దారు పి.శ్రావణ్ కుమార్లు మంగళవారం రంగంలో దిగారు. స్కీమ్కు మూల స్థంబాలుగా నిలిచినా జ్యోతి అయోధ్య కుమార్, వట్టికాల రాధాకృష్ణలను సస్పెండ్ చేశారు. సుభానిని విచారిస్తున్నారు. డైరెక్టర్ల కోసం గాలిస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

పుస్తకాల అభ్యసనంతో ఆనందం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ఇంట్లో కుటుంబ సభ్యులతో బంధం ఉన్నట్లే పుస్తకాలతో అనుబంధం పెంచుకుంటే విద్యార్థి దశ నుండే జీవితం ఆనందంగా, ప్రశాంతంగా ఉంటుందని ఎంపిడిఒ ఎం.శ్రీహరి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం పెద్దూరు బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ఎస్ఆర్ఐ వాసవి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక మిత్ర (గ్రంథాలయాన్ని) ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు పుస్తకాలు చదవడం వలన మానసిక వికాసం జీవిత లక్ష్యాలు రూపొందించుకునే స్థానానికి చేరుకుంటారన్నారు. మండల విద్యాశాఖ అధికారులు ఎస్వి నాయక్, వీరీతరత్నం మాట్లాడుతూ నిరంతరం విద్యార్థులు పుస్తక పఠనం చేయడం వలన విజ్ఞానం, వికాసం, విచక్షణ, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయన్నారు. నిస్వార్థంగా పిల్లల కోసం పుస్తకాలు అందజేస్తూ సేవలందిస్తున్న ఎస్ఆర్ఐ వాసవి అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులతో ప్రతిరోజు ఒక గంట పాటు పుస్తకాలు చదవుతామని ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.సుజాత, జిల్లా రిసోర్స్ గ్రూప్సభ్యులు గండికోట సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ తొలగింపులకు సహకరించాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న అక్రమ కట్టడాలు, తోపుడు బండ్లు తొలగించేందుకు సహకరించాలని కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి వ్యాపారస్తులను కోరారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం వైఎస్ఆర్ బస్టాండ్ సెంటర్ చెన్నూరు రోడ్డు నుండి మలిదేవి రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ ఇబ్బంది కరంగా ఉండడంతో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి సిఐ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో వ్యాపారస్తులకు ట్రాఫిక్పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా తోపుడు బండ్లు దుకాణాల ముందు ఉన్న రేకుల షెడ్లు వల్ల ఎక్కువగా ట్రాఫిక్ ఉండడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే అడ్డుగా ఉన్న వాటిని తొలగించాలని వ్యాపారస్తులకు ఆయన తెలియజేశారు. అనంతరం సిఐ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్లో భాగంగా వారం రోజులపాటు వ్యాపారస్తులకు కమిషనర్ చంద్రశేఖర్రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తామన్నారు. వారంరోజుల లోపు తమ దుకాణాల ముందు ఉన్న రేకులషెడ్లను, తోపుడుబండ్లను వెంటనే తొలగించాలన్నారు. ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న వాటిని తొలగించకపోతే అట్టివారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నగర పంచాయతీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల్లో అధ్యాపకుల విజయం

ప్రజాశక్తి-కావలి : ఫిబ్రవరి 6న విక్రమ సింహపురి పరిధిలోని డిగ్రీ, పీ.జీ. కళాశాలల అధ్యాపక బృందానికి విశ్వవిద్యాలయం వారు నెల్లూరులో ఆట పోటీలు నిర్వహించిన పోటీలలో జవహర్ భారతి అధ్యాపకులు పాల్గొని విజయం సాధించారు. ఈ అధ్యాపకులను ఉద్దేశించి విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్కుమార్ రెడ్డి అభినందిస్తూ దైనందిక యాంత్రిక జీవితం నుంచి కొంతమార్పు, ఊరట, ఉత్సాహం రావాలంటే ఆటలలో పాల్గొనాలని తెలియజేశారు. అలా చేసినందు వల్ల జీవితంలో వారు చేసే పనిపై ఉత్సాహం, సృజనాత్మకత పెరుగుతాయని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి, అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్.మాల్యాద్రి ఈ సందర్భంగా గెలుపొందిన అధ్యాపకులను అభినందించారు. ఈ ఆటలపోటీల్లో టెన్నిస్ సింగిల్స్ విన్నర్. డాక్టర్ ప్రసాద్ రెడ్డి (పీడీ), టెన్నిస్ డబుల్స్ ప్రసాద్ రెడ్డి, రమణారెడ్డి (జువాలజీ లెక్చరర్), టేబుల్ టెన్నిస్ సింగిల్స్ రన్నర్స్ డాక్టర్ ప్రసాద్ రెడ్డి పిడి., టేబుల్ టెన్నిస్ డబుల్స్ రన్నర్స్ ప్రసాద్ రెడ్డి పిడి, ఎస్.కె.అయూబ్ అహ్మద్. (కామర్స్ లెక్చరర్) మహిళల త్రోబాల్ పోటీలలో అశ్విని మ్యాథమెటిక్స్ లెక్చరర్, ప్రత్యూష జువాలజీ లెక్చరర్ విజేతలుగా గెలుపొందారు.

వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న దృశ్యం

జిఒ117 విధానాలపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి

జిఒ నెంబర్ 117 ఉపసంహరణ విధి విధానాలు, స్కూల్స్ రీ స్ట్రక్చర్ విధానాలపై అవగాహన కల్పించేందుకు మంగళవారం పాఠశాల డైరెక్టర్ విజయరామరాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్లో ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు, బుజ్జంపల్లి పాఠశాల సముదాయ చైర్మన్ ఎస్.కె.నాయబ్, గండిపాలెం పాఠశాల సముదాయ చైర్మన్ ఎం.వెంకటేశ్వర్లు, గడ్డంవారిపల్లి పాఠశాల సముదాయ చైర్మన్ ఈ.మాలకొండయ్య, ఉదయగిరి పాఠశాల సముదాయ చైర్మన్ ఐసిఒ నారాయణ, సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.

100శాతం ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న ఎంఇఒ శ్రీనివాసులు

పదో తరగతి విద్యార్థులు9 మంచి మార్కులతో నూటికి నూరు శాతం ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంగళరావు నగర్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో ఎంఇఒ మమేకమై పరీక్షల ముందు వారు పాటించాల్సిన నియమాలను వివరించారు. ఎంత చదివామన్నది ముఖ్యం కాదని ఎంత నేర్చుకున్నామో ఎంత పరీక్షలలో రాయగలమనేది ముఖ్యమని విద్యార్థులకు తెలియజేశారు. గణిత విషయంలో రాని లెక్కలను పదేపదే చేయడం వల్ల ఆ లెక్కలను సులభంగా చేయగలుగుతారని తెలియజేశారు. విద్యార్థులు ఏ విషయంలో అయితే వెనుకబడి ఉన్నారో ఆ విషయ ఉపాధ్యాయుడు ఆ విద్యార్థులను గుర్తించి ఎక్కువ సమయం కేటాయించి వారికి ప్రత్యేక తర్ఫీదు ఇచ్చి వారు ఆ విషయంలో ప్రావీణత సాధించే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షేక్.నూర్జ హాన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-కావలి

వైద్యులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంఎల్ఎ

కావలి పట్టణంలోని మన్నెం గోపాల కృష్ణారెడ్డి కల్యాణ మండపంలో మంగళవారం భారత్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పుటూరి ఏడుకొండలు ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కావలినియోజక వర్గం ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి హాజరయ్యారు. బి.ఆర్.ఎం.పి.డబ్ల్యూ.ఎ.లో సభ్యత్వం కలిగిన గ్రామీణ వైద్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. గ్రామీణ వైద్యులను ఉద్దేశించి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో గ్రామీణవైద్యుల సేవలు మరువలేనివని, మీరు కూడా మీ పరిధిలో వైద్యం చేయాలని, మీ పరిధి దాటి వైద్యం చేయవద్దు ప్రథమ చికిత్స వరకే చేయాలన్నారు. అదేవిధంగా కావలి నియోజకవర్గం గ్రామీణ వైద్యులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తానని తెలిపారు. ఎల్లవేళలా తన పూర్తి సహకారం గ్రామీణ వైద్యులకు అందిస్తానని తెలిపారు. బిఆర్ఎమ్పిడబ్ల్యూఎ అధ్యక్షులు ఏడు కొండలు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు అండగా ఎల్లవేళలా తమ కమిటీ ఎప్పుడూ పనిచేస్తుందని, తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. సమావేశానికి 150మంది గ్రామీణ వైద్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఉప్పుటూరు బాల గురుస్వామి, గౌరవ సలహాదారులు మస్తానయ్య, గౌరవసల హాదారులు కృష్ణారావు, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి ఏడు కొండలు, ఉపాధ్యక్షులు దామ మధుసూదన రావు, కావలి డివిజన్ అధ్యక్షులు శ్రీను కొమ్మి, సెక్రటరీ జి.మాధవ, నాగమణి, కుట్టుబోయిన మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో సామగ్రి చోరీ

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని కోటవీధి ఎంపిపి స్పెషల్ పాఠశాలలో ఆదివారం బాత్ రూమ్లోని స్టీలు కొళాయిల సామగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ తెలిపారు. సోమవారం తాము పాఠశాలకు వచ్చిన తరువాత చూశామని తెలిపారు. చుట్టూ వాకబు చేశామని ఎవ్వరో తెలియలేదని తెలిపారు. గతంలో ఇక్కడ ఇనుప చువ్వలు, హెడ్ లైట్స్, మొక్కలు, తీసేశారన్నారు. అప్పుడూ సీతారామపురం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేవామని, తమ పాఠశాలలో ఎల్ఇడి టివిలు, ఫ్యాన్లు, పాఠశాల బీరువాలు, ఫర్నిచర్, పిఒపి ప్లాంట్, పాఠశాల రికార్డ్స్ ఉన్నాయని, అవి కూడా భవిష్యత్తులో దొంగతనం జరుగుతుందేమో అని భయపడుతున్నామన్నారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణకు తగిన చర్యలు తీసుకొని, దొంగిలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

నేడు బహిరంగ వేలం

ప్రజాశక్తి-దుత్తలూరు

మండలంలోని నర్రవాడలో వేంచేసి ఉన్న శ్రీ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి దేవస్థానం కార్యాలయ ఆవరణంలో వివిధ హక్కులు పొందేందుకు బుధవారం బహిరంగ వేలం పాటలు, టెండర్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఒ ఉషశ్రీ మంగళవారం ప్రకటనలో తెలిపారు. టెంకాయలు, పూజా ద్రవ్యాలు అమ్ముకునే హక్కు, తలనీలాలు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు, అమ్మవారికి సమర్పించే చీరలు,రవికలు సేకరించుకుని అమ్ముకునే హక్కు,ఎండు కొబ్బరి అమ్ముకునే హక్కులకు ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు. పుష్పము, కూరగాయలు, పాలు,పెరుగు, అభిషేకం సామానులు, కరెంటు, ప్లంబింగ్ సామానులు, వస్త్రములు, వంట చెరకు,గోశాలకు వరిగడ్డి సరఫరా చేయు హక్కులు పొందేందుకు మధ్యాహ్నం 3 గంటలకు సీల్డ్ టెండర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ముందుగా డిపాజిట్ చెల్లించి పాల్గొనాలన్నారు.

'కృష్ణచైతన్య' వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక అనిల్ గార్డెన్స్లో కృష్ణచైతన్య జూనియర్ కళాశాలల యాన్యువల్ డే వేడుకలు కృష్ణచైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి, విద్యాసంస్థల డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఆర్ వి కృష్ణారెడ్డి, ఎంఎల్సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. విద్యార్థులు చేసిన డ్యాన్సులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు.. కష్టపడి చదివి.. ఉన్నత లక్ష్యాలను చేరుకొని మంచి స్థాయిలో స్థిరపడాలని సూచించారు. రాబోయే రోజుల్లో.. డిగ్రీ ఇంటర్మీడియట్.. పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి.. గోల్డ్ మెడల్ అందిస్తామని తెలియజేశారు. ఆ దిశగా విద్యార్థులు.. అంకితభావంతో చదివి.. పరీక్షల్లో మంచి మార్కులు సాధించే దిశగా కష్టపడాలన్నారు. తమ కళాశాల విద్యార్థులు..ఉన్నత స్థాయిలో స్థిరపడి.. తిరిగి తమ కళాశాల వేడుకలకు అతిథులుగా రావాలని.. ఇది తన ఆకాంక్ష అని తెలిపారు. ఎంఎల్సి పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ 26యేళ్ల కిందట తన గురువు కృష్ణారెడ్డితో కలిసి కృష్ణ చైతన్య విద్యా సంస్థలను ఏర్పాటు చేశామని తెలిపారు. 140



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎంఎల్సి పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి

మంది విద్యార్థులతో కృష్ణచైతన్య కళాశాలను ఏర్పాటు చేశామన్నారు. నేడు కృష్ణ చైతన్య విద్యాసంస్థల్లో సుమారు 17వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. తమ కళాశాలలో చదువుకున్న వారి పిల్లలు నేడు తమ కళాశాలల్లో విద్య నభ్యసించడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కృష్ణచైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ రాష్ట్రస్థాయిలో తమ సంస్థ ఖ్యాతిని ఇనుమడింప చేయడం తనకి ఎంతో ఆనందాన్ని ఇచ్చే విషయమన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని వారి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. వారిని కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల డీన్లు రామాంజనేయులు రెడ్డి, రామ్గోపాల్ రెడ్డి, పాయసం రమేష్, ఎఒ హరి, చిరంజీవి సుధారాణి, అన్ని క్యాంపస్ల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.



చిన్నారికి ఆర్థికసాయం చేస్తున్న కంచి పరమేశ్వర్రెడ్డి

చిన్నారులకు చేయూత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

తల్లిదండ్రులను కోల్పోయిన ఓ చిన్నారికి నిత్యాన్నదాత, సాంబశివ ఛారిటబుల్ ట్రస్టు అధినేత కంచి పరమేశ్వరరెడ్డి బాసటగా నిలిచారు. మున్సిపల్ పరిధిలో మృతుల కుటుంబాలకు రూ.10వేలు ఆర్థికసాయం అందజేస్తున్న కంచి పరమేశ్వరరెడ్డి ఆత్మకూరు హజరత్తయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయాన్ని అందజేసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో గతంలోనే అతని భార్య కూడా మరణించినట్లు తెలుసుకుని ఒంటరిగా మిగిలిన వారి కుమార్తె నాగజ్యోతి పరిస్థితిని చూసి చలించిపోయారు. ఆ చిన్నారిని ఓదార్చి తమ ట్రస్టు తరపున నెలకు రూ.1000 వంతున రూ.12వేలు అవసరాల నిమిత్తం అందజేస్తామని తెలిపారు. భవిష్యత్తులో నాగజ్యోతికి తమ ట్రస్టు తరపున అండగా నిలుస్తామన్నారు. చిన్నారిని పరిస్థితి తెలుసుకుని స్పందించి సహకారం అందించిన కంచి పరమేశ్వరరెడ్డికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

సొంతింటి కోసం దరఖాస్తులు

ప్రజాశక్తి-ఉదయగిరి

సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు లబ్ధిదారులు ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం కింద కాలనీల కోసం దరఖాస్తులు చేసుకోవాలని హౌసింగ్ ఇఇ మోహన్రావు తెలిపారు. మంగళవారం స్థానిక హౌసింగ్ ఎఇ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లబ్ధిదారులు కాలనీల కోసం వచ్చే వారితో మర్యాదపూర్వకంగా నడుచుకొని కాలనీలను అప్లై చేయాలన్నారు. మంజూరైన లబ్ధిదారులతో సొంతింటి కలపై అవగాహన కల్పించి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చొరవ చూపాలన్నారు. ముందుగా కాలనీల కోసం పోవడంలో సిద్ధంగా ఉన్న సిమెంటు టీల్లును పరిశీలించారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఇఇ ఫిరాన్, హౌసింగ్ ఎఇ రామకృష్ణారావు, వర్క్ఇన్స్పెక్టర్ మల్లు హర్షవర్ధన్రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గండిపాళెంలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని గుడి నరవ, గండిపాళెంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ పాల్గొని వరి పొలాల్లో తీసుకోవాల్సిన మెళకువలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి వేసుకున్న ప్రతిరైతు ఈ-క్రాఫ్ట్ నమోదు చేయించుకుని ఉన్న రైతులకు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్ముకోవడానికి వీలు పడుతుందని రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న రైతు విశిష్ట నెంబర్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్ కోసం ప్రతిరైతు తమ ఆధార్కార్డు, పొలం బుక్ ఆధార్ కార్డుకు లింక్ అయినా ఫోన్ తీసుకొని తమ పరిధిలోని రైతుసేవా కేంద్రంలో వ్యవసాయ ఉద్యాన సహాయకులతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కావున ప్రతిరైతు సరైన ధ్రువీకరణ పత్రాలను తీసుకొని ఫిబ్రవరి చివరిలోగా ఈ ప్రక్రియ ఉంటుందని అందరూ తప్పనిసరిగా విశిష్ట నెంబర్ను యూనిక్ నెంబర్ను పొందగలరని కోరారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్లైన్ ఎత్తు పెంచేందుకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ పెట్రోల్ బంకు వెనకాల ఉన్న హైస్కూల్ రోడ్డు మండల ప్రజా పరిషత్ పాఠశాల వద్ద విద్యుత్ లైన్లో కిందకి ఉండడంతో పెద్ద వెహికల్స్ గానీ, రైతులు గడ్డివాములు తీసుకోవడానికి పోవడానికి ఇబ్బందిగా ఉందని పాడి పరిశ్రమ రైతు నేతాజీ ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించి ఎలక్ట్రికల్ ఎఇ జడ రాయ స్థలానికి వచ్చి పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ లైన్ ఎత్తు పెంచుతానని తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారి జడ రాయ మాట్లాడుతూ విశ్వనాథరావుపేట పంచాయితీ హై స్కూల్ రోడ్ ఈ మధ్యకాలంలో సిమెంట్ రోడ్డు వేయడంతో 230 వాట్స్ విద్యుత్ లైన్లు రోడ్డు క్రాస్ చేస్తున్న లైన్లు బాగా కిందకి ఉండడంతో అటుగా పెద్ద వెహికల్స్ వెళ్లడానికి కష్టంగా ఉన్నందున కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి భారీ వాహనాలకు ఇబ్బంది లేకుండా చూస్తానని తెలిపారు. మండలంలో ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత లైన్మెన్ కానీ విద్యుత్ కార్యాలయంలోని విద్యుత్ సిబ్బందికి గానీ తెలపాలన్నారు.

రీ సర్వే నూరు శాతం పూర్తి చేయాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టి నిర్వహిస్తున్న రీ సర్వే నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ అధికారులను ఆదేశిం చారు. మంగ ళవారం ఆయన మండలంలో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులు ముందుగా మీకు నోటీసులు ఇస్తున్నారా? అని అడిగి తెలుసు కున్నారు. సంబంధిత అధి కారులు సంబంధిత భూమి యజమా నులకు ముందుగా నోటీసులు అందజేసి వారి సమక్షంలో వారి సలహా ప్రకారమే రీ సర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. భూమి విషయంలో దీర్ఘకాలిక ఉన్న భూ సమస్యలను జిల్లా అధికారులు దృష్టికి తీసుకొచ్చి సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వేను వేగవంతం చేయాలని సూచించారు. దీనికి ముందు వరకవి పూడి పంచాయతీ అనంతపురం గ్రామ పరిధిలోని రిలయన్స్ భూములను పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఏడి సర్వే నాగశేఖర్, డిఐ సత్యనారాయణ, రీ సర్వే డి టీ గణేష్ బాబు, మండల సర్వేయర్ మహ్మద్ బాషా, ఆర్ఐ, విఆర్ఒలున్నారు.

సిసి రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-సైదాపురం: మండలంలోని వేములచేడు, కమ్మవారిపల్లి, సైదాపురం, గ్రామంలో 65లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మంగళవారం ప్రారంభించారు ఎంపీపీ మండల అధ్యక్షులు కూటమి నాయకులతో కలిసి ఆయన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిసి రోడ్డు పనులు నిర్మించడం ప్రభుత్వ లక్ష్యమని కూటమి ప్రభుత్వం లో గ్రామాలన్నీ అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. అనంతరం ఇటీవల 793 సర్వే నెంబర్లు 114 ఎకరాల భూమి సైదాపురం గద్దలు తిప్ప వద్ద ప్రభుత్వ భూములు మైనింగ్ లీజు లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ భూములను మైనింగ్ లీజికి ఇస్తున్నట్టు జరుగుతున్న ప్రచారాలను కొట్టి పారేశారు. స్థానిక రైతులు సాగు చేసుకోవాల్సిందిగా మైనింగ్ లీజులు ఉన్న రైతులకు తగు న్యాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

మార్చిలోగా నూరుశాతం పూర్తికావాలి

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని గ్రామాల్లో గృహ నిర్మాణాలు మరింత వేగవంతం చేసి మార్చిలోగా సంబంధిత గ్రామ సచివాలయ ఉద్యోగులకు ఇచ్చిన లక్ష్యాలను నూరుశాతం పూర్తిచేసేలా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన ఇంజినీరింగ్ అసిస్టెంట్లు వర్క్ ఇన్స్పెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి మార్చి నెలాఖరులోగా ఇచ్చిన లక్ష్యాలు పూర్తి కావాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు..

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయరూ..

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మళ్లదిబ్బ కొత్త కాలనీలో గత సంవత్సరంగా విద్యుత్ స్తంభాలు లేక కర్రలు, ఇనుప రాడ్లపై వైర్లతో విద్యుత్ సరఫరా ఇళ్లకు తీసుకుంటున్నామని ఆప్రాంతవాసులు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలంటూ ఆ ప్రాంత మహిళలు మంగళవారం కోవూరు ట్రాన్స్‌కో ఎఇ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గత సంవత్సరంగా తాము స్తంభాల ఏర్పాటుకు కాళ్ల అరిగేలా తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోలేదన్నారు. పంచాయతీ ఆఫీసుకు పోతే

వినతిపత్రం సమర్పిస్తున్న స్థానికులు

కరెంటు ఆఫీసుకు,. కరెంటు ఆఫీసుకు పోతే ఎంపిడిఒ ఆఫీసుకు వెళ్లాలని చెబుతున్నారని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ బాధలను పరిశీలించి కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్తంభాల ఏర్పాటు చొరవ చూపాలని మహిళలు కోరుతున్నారు. ఈ విషయమై ట్రాన్స్‌కో ఏఈ మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు సంబంధించిన అంచనాలు వేసి పంపడం జరిగిందని, త్వరలోనే వాటిని ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రతి రైతూ విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-కొడవలూరు

సొంత భూమి కలిగిన ప్రతి రైతూ విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవా లని ఆత్మ పీడీ శివన్నారాయణ చెప్పారు. ఆయన మండలంలోని ఆలూరుపాడు తలమంచి యల్లాయపాలెం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చు పథకాలు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి ఎరువుల రాయితీలు, పంటల బీమా, పంటలకు కనీసం మద్దతు ధర, పంటల రుణాలు తదితర వాటికి ఈ విశిష్ట సంఖ్యను ప్రామాణికంగా తీసుకుంటారని తెలియజేశారు. గ్రామంలోని ప్రతి రైతూ సేవ కేంద్రం వద్దకు వెళ్లి రైతు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలని కోరారు. పట్టాదారు పాస్ పుస్తకం లేదా వన్ బి ,ఆధార్ జిరాక్స్, ఆధార్ నెంబర్‌కు లింక్ అయినా ఫోను తీసుకుని వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు. కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్త విజయ్ కుమార్ రైతుల వరి పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలి చ్చారు.కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మి, మండల వ్యవసాయ విస్తరణ అధికారి పి వెంకట్రావు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు జి.ఉమా మహేష్, ఎన్.ప్రసాదు, కె.వి పృధ్వీ పాల్గొన్నారు.

నీటిపారుదల గణనపై శిక్షణ

మాట్లాడుతున్న గణాంకాధికారి పీ.వీ.ఎస్.టీ రాంప్రసాద్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం చిన్న తరహా నీటిపారుదల గణన శిక్షణ తరగతులు జరిగాయి. త్వరలో దేశవ్యాప్తంగా మొదలు కానున్న 7వ చిన్నతరహా నీటిపారుదల గణన, 2వ జల వనరుల గణనలకు సంబంధించి ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. డిప్యూటీ తహశీల్దార్ జి. శివ య్య, నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాల య ఉపగణాంక అధికారిణి ఇందిర పర్యవేక్షణలో మండల గణాంకాధికారి పీ.వీ.ఎస్.టీ రాంప్రసాద్ నిర్వ హించారు. ఈ గణనలో 2023-24 సంవత్సరం ప్రాతిపదికగా తీసుకుని మండలంలోని అన్ని రకాల జలవనరులు, చిన్న తరహా నీటి పారుదల వనరులు అంటే చెరువులు, కుంటలు, బోరుబావులు తదితర వన రుల వివరాలు జియో ట్యాగింగ్ చేస్తూ యాప్ ద్వా రా ఎలా అప్ లోడ్ చేయాలో రాంప్రసాద్ గ్రామ రెవెన్యూ అధికారులకు వివరించారు. ప్రధానంగా మండలం లోని ఉపరితల భూగర్భ సాగునీటి వనరులు ఈ గణన పరిధిలోనికి రానున్నాయి. సర్వేలో వచ్చే సం దేహాలకు సాంకేతిక సమస్యల పరిష్కారానికి డివిజన్ స్థాయిలో తాము అందుబాటులో ఉంటామని తెలిపారు. గణన ఎటువంటి లోపాలు లేకుండా పక్కాగా నిర్వహించాలని మండల ఉపతహశీల్దార్ శివయ్య సూచించారు. కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ గణేష్ , సీనియర్ సహాయకులు వెంకటేష్, క్షేత్ర స్థాయి పర్యవేక్షకులు మండల ఆర్ఐ ద్వారకానాథ్, గ్రామ పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు పోలీస్ సర్కిల్ పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్ కేసుల పరిష్కారంపై ఆయా స్టేషన్ల ఎస్ఐలు కేసుల పరిషా రంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి అన్నారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో మంగళవారం కోవూరు, ఇందుకూరుపేట మండలాలకు సంబంధించిన ఎస్ఐలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ, ఎస్పి ఆదేశాల మేరకు ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో సీసీ

మాట్లాడుతున్న సిఐ సుధాకర్‌రెడ్డి

కెమెరాల ఏర్పాటు మరింత వేగవంతం చేయా లన్నారు. వ్యాపారస్తులు పూర్తిస్థాయిలో సహకరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు పూర్తిగా రూపుమాపేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ వారీగా కేసుల పురోగతిపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎస్ఐలు రంగనాథ్‌గౌడ్, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్లు అందజేస్తున్న శివుని నరసింహరెడ్డి

నర్సింహులు రెడ్డి చొరవ స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి తమ దాతృత్వాన్ని చాటుకుని పాఠశాలకు 10 ఫ్యాన్లు వితరణగా అందజేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీరాణి తెలిపారు. స్థానిక పచ్చిపాల రామనాథమ్మ బాలికోన్నత పాఠశాలలో సమావేశం మందిరం, పలు విద్యార్థుల తరగతి గదుల్లో ఫ్యాన్లు లేక ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన నరసపింహులురెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని వీటిని అందజేయడం ఆయన దాతృత్వానికి నిదర్శనమన్నారు. జెడ్‌పిటిసి సభ్యులు శ్రీలత మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థులు రానున్న పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మరింత పేరు తేవాలని ఆకాంక్షించారు. నరసింహులురెడ్డి గత సంవత్సరాలుగా పాఠశాలకు ఇటువంటి సేవలు చేస్తూనే ఉన్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ మాజీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త సి. వెంకటసుబ్బయ్యలు పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలకు ఫ్యాన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

ఈకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రైతులు అందరూ ఈకెవైసి తప్పకుండా చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వివి శిరీష రాణి సూచించారు. మంగ ళవారం మండలంలోని మాచర్లవారిపాలెం, వరకవి పూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంఏఓ వరి సాగులో చేపట్టాల్సిన పద్ధతుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరు రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని, ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. రైతులం దరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, దీనివలన వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న అన్ని పథకాల పొందే అర్హత ఉంటుందన్నారు. వరిలో ఆఖరి దఫాగా ఎకరాకు నత్రజనితో పాటు 25 కేజీల యూరియ వేయాలని, దీనివలన గింజ గట్టిపడి నాణ్యత పెరిగి మంచి దిగుబడికి అవకాశం ఉందని ర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు స్వాతి, విద్యాసాగర్, మత్స్య శాఖ వి.ఎఫ్.ఏ సంధ్య, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉలవపాడు

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని వేరే పల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి తిరుమల జ్యోతి పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని పూర్తి ఆధునికీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు కార్డు ఆధా రతరహా లో అందిస్తుందని తెలిపారు. రైతులందరు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల వద్దకు ఆధార్ కార్డు, ఆధార్ లింక్ ఫోన్ నెంబర్, పొలం పాస్ పుస్తకం, తీసుకొని వెళ్లాని తెలిపారు. ఈ విశిష్ట కార్డు పొందిన వారికి కింద తెలిపిన పథకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు.